# జోరుపెంచిన చింతా ప్రభాకర్



చింతా ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కొండాపూర్ నాయకులు(ఫైల్)



చింతా ప్రభాకర్‌కు మద్దతు తెలుపుతున్న పాస్టర్లు(ఫైల్)

- గ్రామాల్లో పర్యటన.. మద్దతు పలుకుతున్న ప్రజలు
- పార్టీ శ్రేణులతో వరుస సమావేశాలు
- చేరికలపై ప్రత్యేక దృష్టి
- చింతాకు అండగా భిన్న సామాజిక వర్గాలు, ఉద్యోగ సంఘాలు

సంగారెడ్డి అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ): సంగారెడ్డి నియోజక వర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ జనంలో మమేకమవుతున్నారు. ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్‌రావు సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా హ్యాండ్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్ పేరును ప్రకటించారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించింది మొదలు చింతా ప్రభాకర్ ప్రజల్లో ఉంటూ అన్ని వర్గాల మద్దతు కూడగడుతున్నారు. సీఎం కేసీఆర్, ఆర్థిక వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు సూచనల మేరకు ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ నియోజకవర్గంలోని ప్రజలతో పాటు మేధావులు, విద్యావంతులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులను కలిసి మద్దతు కూడగడుతున్నారు. అలాగే నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాల పెద్దలను కలుస్తున్నారు. ఎన్నికల్లో తన గెలుపుకు సహకరించాలని ప్రతిఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా చింతా ప్రభాకర్‌కు మద్దతు ఇస్తున్నారు. ఇటీవల సమావేశమైన రేషన్ డీలర్లు తమ మద్దతు బీఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్‌కు ఉం టుందని ప్రకటించారు. ఈమేరకు సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేసి చింతా ప్రభాకర్‌కు అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, విశ్రాంత ఉద్యోగులు సైతం తమ మద్దతును ప్రకటిస్తున్నారు. విభిన్న సామాజిక వర్గాల ప్రజలు చింతా ప్రభాకర్ వెన్నంటే నడుస్తున్నారు. ముఖ్యంగా నియోజక వర్గంలోని ముస్లిం మైనార్టీలు, క్రిస్టియన్ మైనార్టీలు సైతం చింతాకు అండగా నిలుస్తున్నారు.

### జనంతో మమేకమై....

సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ ఎన్నడూ ప్రజలకు దూరంకాలేదు. సంగారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఓటమి పాలైనప్పటికీ చింతా ప్రభాకర్ జనంలోనే ఉన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన జగ్గారెడ్డి ప్రజలకు అందుబాటులో లేకుండాపోయారు. కనీసం ఫోన్‌లో కూడా చిక్కని పరిస్థితి. అయితే చింతా ప్రభాకర్ మాత్రం సదాశివపేటలోని తన నివాసం, సంగారెడ్డిలోని తన కార్యాలయంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి పెద్దపీట వేశారు. కరోనా సమయంలో నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచారు. కరోనా బారిన పడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందేలా చూసి ప్రజల ప్రాణాలు కాపాడారు. సీఎం రిలీఫ్‌ఫండ్ డబ్బులు ఇప్పించి పేద రోగులకు అండగా నిలిచారు. చింతా ప్రభాకర్‌కు ఫోన్ చేస్తే చాలు సమస్య పరిష్కారమవుతుందన్న పేరు తెచ్చుకున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై కోలుకున్న అనంతరం తిరిగి ప్రజాసేవలో మునిగిపోయారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంతో సంగారెడ్డి నియోజకవర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారు. పేదలకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేశారు. ముఖ్యంగా సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సంగారెడ్డికి మెడికల్ కాలేజీతోపాటు నర్సింగ్, పారామెడికల్ కాలేజీలను సాధించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం చింతా ప్రభాకర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. నియోకవర్గంలోని గ్రామాల్లో పర్యటిస్తూ మద్దతు కూడగడుతున్నారు. పార్టీలకు అతీతంగా సామాన్య ప్రజలకు ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. ప్రజా మద్దతుతో ఎన్నికల్లో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

### చేరికలపై ప్రత్యేక దృష్టి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ పార్టీ శ్రేణుల్లో సైతం ఉత్సాహాన్ని నింపుతున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసేలా ముందుకు నడిపిస్తున్నారు. ఇటీవల నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండల పార్టీ నాయకులతో సమావేశమై ఎన్నికల సన్నద్ధతపై చర్చించారు. నియోజకవర్గ స్థాయి నాయకులు మొదలు కార్యకర్తలకు వరకు అందరూ సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. బూతుస్థాయి కమిటీలను వేసి వారితో వరుసగా సమావేశమవుతున్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ కేడర్ పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. పార్టీలో చేరికలపైన చింతా ప్రధానంగా దృష్టి పెట్టారు. ఇటీవల నియోజకవర్గంలోని కాంగ్రెస్, బీజేపీల నుంచి నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. త్వరలోనే కాంగ్రెస్, బీజేపీకి చెందిన ముఖ్యనేతలు కొంతమంది బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉంది. చింతా ప్రబాకర్ మిగతా పార్టీల కంటే ముందుగానే గెలుపు వ్యూహాలకు పదునుపెడుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిక

## ఎంపీ సమక్షంలో చేరిన బీజేవైఎం పట్టణశాఖ అధ్యక్షుడు

చేగుంట, అక్టోబర్ 12: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్‌లో భారీగా ఇతర పార్టీల నాయకులు చేరుతున్నారని మెదక్ పార్లమెంట్ సభ్యుడు, దుబ్బాక బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. దుబ్బాక బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో గురువారం నార్సింగి బీజేవైఎం పట్టణశాఖ అధ్యక్షుడు శిర్న అభిలాశ్ బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. శిర్న అభిలాశ్‌కు ఎంపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నార్సింగి జడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మైలరాంబాబు ఉన్నారు.



నార్సింగి బీజేవైఎం పట్టణశాఖ అధ్యక్షుడు శిర్న అభిలాశ్‌కు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

# ఇంజినీరింగ్, సెక్టార్ అధికారులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా

మెదక్ రూరల్ అక్టోబర్ 12: కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి రాజర్షి షా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి గురువారం ఇంజినీరింగ్ అధికారులు, సెక్టార్ అధికారులతో సమవేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభకు సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లాలో 50 మంది సెక్టార్, ఆరుగురు రిజర్వుడు సెక్టార్ అధికారులను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఇప్పటికే చేపట్టిన పనులను పూర్తి చేయాలని, కొత్త పనులు చేపట్టవద్దని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, పంచాయతీరాజ్ ఇంజినీర్లు, విద్యాశాఖ అధికారులు, ఎంఈఆర్‌వోలు, ఎంపీడీవోలు తదితరులు ఉన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# మల్లన్న హుండీ లెక్కింపు

చేర్యాల, అక్టోబర్ 12: కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ హుండీలను మహా మండపంలో ఆలయ ఈవో బాలాజీ ఆధ్వర్యంలో దేవాదాయశాఖ సిద్దిపేట డివిజన్ ఇన్‌స్పెక్టర్ రంగరావు పర్యవేక్షణలో గురువారం లెక్కింపులు జరిగాయి. ఆలయంలోని 23 హుండీలకు ఆలయ అర్చకులు, ఉద్యోగులు, తాత్కాలిక సిబ్బంది, రాజన్నసిరిసిల్ల జిల్లాకు చెందిన శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి సభ్యులతో లెక్కించారు. 62రోజుల్లో రూ.65,18,785 నగదు, 25 గ్రాముల మిశ్రమ బంగారం, 4,500 గ్రాముల మిశ్రమ వెండి సమకూరింది. దీంతో పాటు 11విదేశీ కరెన్సీ నోట్లు, 1000 కిలోల మొక్కుబడి బియ్యం వచ్చింది. ఈ సందర్భంగా ఆలయంలో ఈవో విలేకరులతో మాట్లాడుతూ నగదును స్థానిక ఏపీజీవీబీలో జమ చేశామన్నారు. లెక్కింపులో ఏఈవో వైరాగ్యం అం జయ్య, పర్యవేక్షకుడు నీల శేఖర్, ఆలయ స్థానాచార్యుడు పడిగన్నగారి మల్లేశం, ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



నగదు లెక్కిస్తున్న శివరామకృష్ణ భజన మండలి సభ్యులు

# ఖాజాపూర్ శివారులో ప్రతీకార హత్య



ఘటనాస్థలాన్ని సందర్శించి పరిశీలిస్తున్న డీఎస్పీ, సీఐ

- తల్లిని చంపిన హంతకుడిని చంపి దహనం చేసిన కుమారుడు
- ఖాజాపూర్ శివారులో ఘటన
- స్థలాన్ని సందర్శించిన డీఎస్సీ, సీఐ

సిర్గాపూర్, అక్టోబర్ 12: కన్నతల్లిని హతమార్చిన వ్యక్తిని ప్రతీకారంతో హత్య చేసి దహనం చేసిన సంఘటన సిర్గాపూర్ మండలం ఖాజాపూర్ శివారులో చోటుచేసుకుంది. గురువారం రాత్రి కంగ్టి సీఐ జక్కుల హన్మంతు తెలిపిన వివరాల ప్రకారం..సిర్గాపూర్ మండలపరిధిలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన కురుమ గోపాల్, కల్హేర్ మండలం మీర్‌ఖాన్‌పల్లి గ్రామానికి చెందిన ముప్పిడి రాములు(35)ను బుధవారం సాయంత్రం హత్య చేసి మృతదేహాన్ని కాల్చి వేశాడు. పదేండ్ల కిందట కల్హేర్ మండలం మీర్‌ఖాన్‌పేటకు చెందిన ముప్పిడి రాములు, ఖాజాపూర్‌కు చెందిన గోపాల్ తల్లి లింగమ్మను కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం వడ్డేపల్లి శివారులో కాళ్లు, చేతులు నరికి హత్య చేశాడు. గతంలో కేసులు కూడా నమోదయ్యాయి. ఖాజాపూర్ కురుమ గోపాల్ పథకం ప్రకారం ముప్పిడి రాములును బుధవారం సాయంత్రం ఖాజాపూర్ శివారులోకి రప్పించి తనే హత్య చేశానని పోలీసుల ఎదుట లొంగిపోయాడు. మృతుడి భార్య ముప్పిడి సాయవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ హన్మంతు తెలిపారు. ఈమేరకు గురువారం నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్‌రెడ్డి, కంగ్టి సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ జక్కుల హన్మంతు ఘటనా స్థలాన్ని చేరుకొని పరిశీలించారు. ఈ కేసులో కురుమ గోపాల్‌తోపాటు ఇంకా ఎవరెవరు ఉన్నారు, హత్యకు గురైన రాములును ఇక్కడికి ఎలా రప్పించారనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. పూర్తిస్థాయి దర్యాప్తు చేపడుతున్నారు. ఘటనా స్థలాన్ని పోలీసు సిబ్బంది పరిశీలించారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657